# <u>ఇందుశేఖర ఇందుశేఖర ఇందుశేఖర కావరా</u>

**రచయిత:** శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి

**<u>పల్లవి:</u>** ఇందుశేఖర ఇందుశేఖర ఇందుశేఖర కావరా |
ఇందుశేఖర ఇందుశేఖర ఇందుశేఖర బ్రోవరా ||
|| ఇందుశేఖర ||

**<u>చరణం-1:</u>** వెండికొండ నివాసముండగ రుద్రభూమి నివాసమా |
యక్షసఖుడు కుబేరుడుండగ బిక్షమెత్తుట భావ్యమా ||
పాహియనగా బ్రోచు దేవర దేహియనగా న్యాయమా |
ఇందుశేఖర ఏమిటీ ఇది ఎందుకయ్య దయామయా ||
|| ఇందుశేఖర ||

**<u>చరణం-2:</u>** లోకమాత భవాని నీ సగభాగమై మురిపించగా |
యోగివోలె విరాగి వోలెను ఏల స్వామి విరాగము ||
బ్రహ్మ విష్ణువు నీ రహస్యము పట్టజాలరు ఈశ్వరా |
ఇందుశేఖర ఏమిటీ ఇది ఎందుకయ్య దయామయా ||
|| ఇందుశేఖర ||

**<u>చరణం-3:</u>** కాంచనాభరణాలు వలదని ఏల పాముల హారము |
మృష్టభోజన మారగించక ఇష్టమాయె విషాన్నమే ||
పూల గంధము వీడి బూడిద పూయనేల దయామయా |
ఇందుశేఖర ఏమిటీ ఇది ఎందుకయ్య దయామయా ||
|| ఇందుశేఖర ||
ఇందుశేఖర బ్రోవరా ______2

Kshetra Carnatic Classical Music, Kuchipudi and Western Dance Classes
(Online/Offline)

Anjali Sudheer Bandari - **+91 9966200544.** Copyright © www.meanjalisudheer.com